శ్రీ రమణ జ్యోతి | Sri Ramana Jyothi
మే 2021 | May 2021

ఈ సంచికలో ... | IN THIS ISSUE ...

1. డా॥ కే.యస్. గారి 82వ ప్రవచనం — డా॥ వి. రామదాస్ మూర్తి 3
2. శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు — మల్లాది ఫణిమాల 13
3. శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) — జి. శ్రీహరిరావు 20
4. అసలైన గురువు — డా॥ వి. రామదాస్ మూర్తి 23
5. Let Him Carry Your Burden — Dr. K. Subrahmanian 30
6. Kavyakantha's Chatvarimsat — V. Krithivasan 38
7. Ekatma Panchakam — 41
8. The Human dimensions of Sri Bhagavan Swami Pranavananda — G. Sri Hari Rao 50

## Events in Sri Ramana Kendram in May 2021

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 9th - Sunday - Bhagavan's 71st Aradhana
3. 17th - Monday - Punarvasu Satsang - 6.00 - 7.00 p.m.

(Devotees may please note that due to Social distancing, satsangs are being held online. For details please contact Kendram Office)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# ధనము, పని, ఆనందాన్నిస్తాయా ?

డా॥ కే.యస్. గారి 82వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

సత్సంగం ముగింపు సమయంలో మనం పఠించే శ్లోకం యొక్క అర్థం ఏమిటో తెలుసుకోవాలని కొందరికి ఆసక్తి వుండ వచ్చు. ఆ శ్లోకాన్ని సాధారణంగా కార్యాల చివర్లో చదువుతారు. ఏ పూజ, జపం, ధ్యానం వివాహ కార్యక్రమం, శ్రాద్ధాల చివర పఠిస్తారు:

న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకం అమృతత్వ మానసుః

దాన్ని ఎందుకు పఠిస్తారు? దాని భావమేమిటి? మనం ఈ లోకంలో శాశ్వతంగా జీవించి వుండాలనుకుంటాము; కాని అది కుదరదు. ఏదో ఒక రోజున ఈ శరీరం నిర్జీవమౌతుంది. గొప్ప వ్యక్తులు సాధించిన గొప్ప కార్యాలు-గ్రంథాలు, భాషణలు, పెద్ద త్యాగాలు - వాటిని మనం గుర్తుంచుకుంటాం. వాళ్ళలాగ మనం కూడ అలా సాధించాలనుకుంటాం. భవిషత్తు మనల్ని గుర్తుంచు కోవాలని కోరుకుంటాం. శాశ్వతత్వాన్ని, అమృతత్వాన్ని ఆశిస్తాం. ఇది చాలా మందిలో వుండే ఒక బలహీనత. కొందరు ప్రఖ్యాతు లౌతారు, కొందరు కాలేరు. ఏదో ఒక విధంగా శాశ్వతత్వాన్ని సాధించ గలమని నమ్ముతాం. కాని మనం నిత్యం జ్ఞాపకం వుంచుకునే వాళ్ళు ఎవరు? ఎందరో ధనవంతులు, గొప్ప రాజులు, మొదలైన వారు ఎంతో మంది వుండి వుండవచ్చు. అందరినీ మనం జ్ఞాపకం వుంచుకోము. ఈ శ్లోకం ప్రకారం కొందరు మాత్రమే శాశ్వతత్వాన్ని, అమృతత్వాన్ని పొందుతారు. ఎందువల్ల?

**శాశ్వతత్వం**

న కర్మణా న ప్రజయా ధనేన ..... వాళ్ళు ధనం వల్ల కాని, గొప్ప కార్యం చేసినందు వల్ల కాని, సంతానం వల్ల కాని శాశ్వతత్వాన్ని పొందలేదు. తాము చేసిన త్యాగాల వల్ల శాశ్వతత్వాన్ని పొందగలిగారు - త్యాగానైకే అమృతత్వ మానసుః భోగం వల్ల కాదు, త్యాగం అంటే త్యజించడం వల్ల శాశ్వతత్వాన్ని పొందారు. మనం చేసే కార్యాల వల్ల మనకు లాభం చేకూరుతుందని, వివిధ గొప్ప పనులు సాధిస్తే అమృతత్వం కలుగుతుందని భావిస్తాం. ఆ నమ్మిక తప్పని ఈ శ్లోకం చెబుతోంది.

అందరమూ ఏదో ఒక పని చేయాలనుకుంటాం. ఎవ్వరూ ఏమీ చేయకుండ వుండాలని అనుకోరు. సోమరి వ్యక్తిని - తాను చేయవలసిన పనిని చేయని వ్యక్తిని విమర్శిస్తాం.

ఏదైన పనిని చేయమంటే అతను సినిమా చూస్తాడు. సమయాన్ని వృథా చేస్తాడు. ఉపయోగకరమైన కార్యాన్ని చేయడంలో కాలం గడపాలని అంటాము. ప్రతి ఒక్కరం జీవనాధారంగా ఒక పనిని చేయాలని భావిస్తాం. ఇతరుల మీద ఆధారపడరాదని అనుకుంటాం. తల్లిదండ్రుల దగ్గర, లేదా ఇతరుల దగ్గర డబ్బు అడిగి తీసుకుని బ్రతికేవాడిని సోమరిపోతు అంటాం. ఏ పనిని చేయకపోవడమేగాకుండ, అందరూ మంచిదనుకొనే విధంగా జీవించడం లేదు. అతని జీవితమే ఫలవంతమైనదిగా భావిస్తాం. కాలాన్ని వృథాగా గడిపే సోమరి అతను. లోకం అలాగే అంటుంది.

## జ్ఞాని యొక్క ప్రవర్తన

ఒక జ్ఞానిని సరిగా అర్థం చేసుకొనకపోతే, అతని పట్ల మన ప్రవర్తన అలాగే వుంటుంది. జ్ఞాని సమయాన్ని వృథా చేస్తున్నాడని అనుకుంటాం. కొందరు భగవాన్ గురించి అలాగే అనేవారు. ''ఎప్పుడూ ఒక చోట కూర్చొనుంటావు. ఏదైనా చేయొచ్చుగా, నీవు పని చేయని సోమరి'' అని అనేవాళ్ళు. కాని ఒక అరగంట పాటైనా సరే కదలక కూర్చుని వుండడం ఎంత కష్టమో మీకు తెలుసా? దేహం యొక్క కదలిక మనసు కదలిక వల్ల జరుగుతుంది. మనసు చలిస్తున్నప్పుడు, శరీరం చలిస్తుంది. మనం ఇతరులకు తెలియని విధంగా, అతి చురుకుగా వున్నప్పుడు, వాళ్ళు మనం ఏమీ చేయడం లేదని అనుకుంటారు.

పంకా అత్యధిక వేగంగా తిరుగుతున్నప్పుడు దాని రెక్కలు మనకు అగుపడవు. పంకా కదలక ఆగినప్పుడు మాత్రమే రెక్కలను విడివిడిగా చూడగలుగుతాం. వేగం ఎక్కువైనప్పుడు మనకు గాలి వీస్తుంది, కాని రెక్కలు అగుపడవు. జ్ఞాని ఆ విధంగా పని చేస్తుంటాడు. నిజంగా పని చేస్తున్నప్పటికీ, మనకు ఆ విషయం తెలియదు.

స్థిరంగా వున్నట్లు కనిపించినప్పటికీ, పంకా మాదిరి, అతను మనకు కనిపించక అతి చురుకుగా పనిచేస్తుంటాడు. సాధారణ మానవులమైన మనకు పని చేయడం అలవాటు. మనం స్థలాలు మారుతుంటాం, చదువుతుంటాం, మాట్లాడుతుంటాం. ఏదో పనికి వచ్చే పనిని చేస్తున్నామని సంతోషపడుతుంటాం. కాని జ్ఞాని ఏమీ

చేస్తున్నట్లు అగుపడక చేస్తుంటాడు. అది చురుకుగా చర్య జరుపుతున్నప్పటికీ, ఏమీ చేయనట్లు అనిపించే స్థితి. ఈ అసాధారణ స్థితి వల్ల మనకు స్థిరంగా వున్నది తోచడం తప్ప పని చేస్తున్నట్లు గోచరించదు.

**నిరాశ, కారణం**

జీవితంలో మనకు కొన్ని ఆశలు, కోరికలూ వుంటాయి. వాటిని తీర్చుకోవాలని ఇష్టపడతాం. కాని ఏదో కారణాల వల్ల అది వీలు కానప్పుడు నిరాశకు గురౌతాం. ఇంజనీరు, ఐఎస్ అధికారి, లేదా శాస్త్రజ్ఞుడు కావాలన్నది సఫలం కాకపోవచ్చు. కనీసం మన తరువాత గుర్తుండే విధంగా మన పిల్లలు అలాంటివి సాధించి, మన కలలు అలా తీర్చుకుందామనుకుంటాం. కాని కూతురు లేదా కొడుకుకు అందులో ఆసక్తి లేదు. వాళ్ళు మీ ఇష్టం ప్రకారం ఆ వృత్తి, లేదా ఉద్యోగాలు చేయవచ్చు. అలాంటప్పుడు ఏదో ఒక రోజు మీ ప్రయత్నాలు, శ్రమను వాళ్ళు గుర్తించకపోవచ్చు. మీలాగ వాళ్ళు మిమ్మల్ని మెచ్చుకోలేదని నిరుత్సాహపడతాం. అంతే కాకుండ, మీ యథార్థ పరిస్థితులను గుర్తెరగకుండా, మీరు వాళ్ళ లాగ అలా సాధించలేకపోయారన్న అభిప్రాయానికి రావచ్చు కూడ. మిమ్మల్ని మెచ్చుకోకపోవడం అటుంచి, కృతజ్ఞత చూపకుండ, మీ పట్ల తృణీకార భావం ప్రదర్శించవచ్చు.

ఎందరో అతి సాధారణ తల్లిదండ్రులు తమ పిల్లలను గొప్ప స్థాయి, ఖరీదైన 'పబ్లిక్' స్కూళ్ళకు పంపడం నాకు తెలుసు. వాళ్ళు పాశ్చాత్య పోకడలను అలవాటు చేసుకుని, పదమూడు, పధ్నాలుగు

ఏళ్ళకు తల్లిదండ్రులను తప్పు పడతారు. చేతులు కడుక్కోకుండ తినడం, ఇతర సామాజిక పద్ధతులను పెద్ద వారు పాటించరని విమర్శిస్తారు. తమను ఆ స్థాయికి తెచ్చిన తల్లిదండ్రులనే చిన్న చూపు చూస్తారు.

ఆదిశంకరులు "కాతే కాంతా కస్తే పుత్రః సంసారోయమతీవ విచిత్రః । కస్యత్వం వాకుత ఆయాతః తత్వం చింతయ తదియః భ్రాంతః" అంటారు. మన పిల్లలకు ఒక్కొక్కరికి తమ తమ అభిరుచులు వుంటాయి. తాము ఏదో చేయాలని, కావాలని అనుకుంటారు. వాళ్ళు సాధించవచ్చు, లేదా అలా కాలేకపోవచ్చు. మనం సలహాలు ఇస్తాం. వాళ్ళు ప్రతి దాన్ని పాటించక పోవచ్చు. మన పిల్లల మీద లేదా ధనం మీద మనకు అధికారం లేదని గుర్తించాలి. మన పిల్లల చిన్నతనంలో వాళ్ళపై ఏ అదుపు మనకు వుంటుంది? చాలా కొంచెం మాత్రమే. వాళ్ళు మాట వినకపోయి నప్పటికీ, మనమేమి చేస్తాం? అప్పుడు సంతోషిస్తాం, నవ్వుకుంటాం. కాని బిడ్డ పెరిగిన కొద్దీ, అలాగే ప్రవర్తిస్తే, మొండివాడని, లేదా పెద్దలంటే గౌరవం లేదని అనుకుంటాం.

రామాయణాన్ని చదవడం అందుకే ఎంతో ముఖ్యం. అందులో అంతా వుంది. విశ్వామిత్రుడు రామలక్ష్మణులను అడవికి తీసుకెళ్ళి తనను బాధిస్తున్న రాక్షసులను చంపమని ఆజ్ఞాపిస్తాడు. ఆ ఘట్టం తరువాత విశ్వామిత్రుడు అన్నదమ్ములను మిథిలకు తీసుకెళ్ళడం, జనకుని సభలో రాముడు శివధనస్సును విరవడం తెలిసిన విషయాలే. కాని జనకుడు తన వాగ్దానం ప్రకారం సీతను వివాహమాడమన్నప్పుడు వెంటనే రాముడు అంగీకరించలేదు.

మొదట తమ తండ్రి దశరథ మహారాజుకు ఈ కబురు పంపి తండ్రి ఒప్పుకున్న తరువాతనే వివాహం చేసుకొనగలనని రాముడు తెలిపాడు. ఇది ఎంతో గొప్ప విషయం. శ్రీరామునికి తన ధర్మం తెలుసు, తన బాధ్యతలు తెలుసు. అందుకే రామచంద్రుడికి మూర్తీభవించిన ధర్మమని పేరు వచ్చింది. మన విధులను సక్రమంగా నిర్వర్తించాలంటే శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలి, మోక్షం కావాలంటే శ్రీకృష్ణుని పూజించాలనీ అంటారు.

## సంసారం విచిత్రం

ఆదిశంకరులు ప్రతి విషయంలో ఆయా అవధులు గుర్తుంచుకోవాలంటారు. ఈ లోకం బహు విచిత్రమైనది. వ్యక్తికి ఇరవైమూడు, ఇరవై నాలుగేళ్ళు వచ్చేసరికి, తల్లిదండ్రులతో బాటు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ళు వస్తారు. వివాహం తరువాత, శేష జీవితంలో క్రొత్తగా వచ్చి, చేరిన స్త్రీ పట్ల ఆకర్షణ పెరుగుతుంది. అంతకు పూర్వం లాగ ఇతరుల పట్ల అదే పూర్వపు ఆదరణ వుండక పోవచ్చు. ఆ తర్వాత పుట్టుకొచ్చిన పిల్లల పట్ల అంతకంటే అనురాగం ఏర్పడుతుంది. అసలు తల్లిదండ్రులు, సోదరీ సోదరుల కంటే తరువాత జీవితంలోకి వచ్చిన ఆ స్త్రీ ఎవరు?

అసలు భార్య ఎవరు? కొడుకు ఎవరు? ఆలోచిస్తే, నీవు ఎవరికి చెందుతావు? నీ ఆప్యాయతలను మార్చుకొనడంలో నీ ప్రయత్నం ఏమైనా వుందా? నీవు పుట్టాలని అనుకొన్నావని నీవు చెప్పావా? నీ తల్లితండ్రులను నీవు ఎన్నుకున్నావా? నీ పిల్లలు ఎలాంటివారో అన్నది నీ కోరిక ప్రకారం జరిగిందా? ఒక

కుటుంబంలో నీవు జన్మించిన వెంటనే, తల్లి, తండ్రి, తాత, అమ్మమ్మ, అక్క చెల్లెళ్ళు అందరూ అప్పటికే నిశ్చయింపబడ్డారు. మొత్తం పరిస్థితులు నిర్ణయింపబడ్డాయి. ఇలాంటి వాతావరణంలో ఎందుకు పుట్టాను? వేరే పరిస్థితుల మధ్య పుట్టి వుండవచ్చు కదా? తర్కంతో ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం కుదరదు. పెద్దలు అది ప్రారబ్ధవశాత్ జరిగిందంటారు. వీళ్ళందరూ జీవితం మధ్యలో వచ్చిన వాళ్ళని అంటారు. శంకరులు ఎవరికి స్వంతం? ఎక్కడి నుంచి వచ్చావు? ఈ విషయమై ఉత్సాహపడి, భార్య, పిల్లలు అంటూ ఎక్కువ లంపటం పెట్టుకోవద్దు. అనురాగం చూపడం సరే కాని విపరీతమైన అనుబంధం పనికిరాదంటారు. అలాగైతే వాళ్ళు లేని జీవితం దుఃఖమయమైనదవుతుంది.

నిజమైన ప్రీతి అంటే అవతల మనిషిని కట్టేసుకునడమని భావించరాదు. అలాంటప్పుడు మనం చెప్పేదే కోరినదే వాళ్ళు చేయాలన్న అభిప్రాయం ఏర్పడుతుంది. చెప్పిన మాట కుమారుడు వినలేదంటే, కోపం, అసంతృప్తి కలుగుతుంది. కాని యథార్థమున ప్రేమ వున్న చోట స్వతంత్రత వుంటుంది. సాధారణ గురువు తనను ఆశ్రయిస్తే, ఏదో ప్రసాదిస్తానంటాడు. అలా తనతో బంధించాలను కుంటాడు. కాని జ్ఞాని ఆశ్రయించినవారి జీవితాన్ని తానే నడుపు తాననడు. వీలైనంతగా మార్గదర్శన చేస్తూ, వాళ్ళకు స్వతంత్రంగా జీవించగలమనే ధైర్యాన్ని ప్రసాదిస్తాడు. ఆ పరిస్థితుల్లో మనం చేసే పనులను గురువుగారే మనకు తెలియకుండ మనచే చేయిస్తాడు. బహిరంగంగా చెప్పక దారి చూపుతుంటాడు. మామూలు

"గురువులైతే" "ఇలాగే చెయ్యి, లేకుంటే ఏదో జరుగుతుంది" అని భయపెడుతుంటారు.

**అనుబంధాలు పనికిరావు**

వస్తువులు లేదా ఇతర వ్యక్తులతో అనుబంధం పెంచుకోవడమన్న దాన్ని మనం మానుకోవాలి. డబ్బు విషయానికి వస్తే, ఎక్కువ, ఇంకా ఎక్కువ ధనాన్ని పోగు చేసుకుని, సంతోషంగా వుండాలనుకుంటే, అది ఎప్పటికీ తృప్తినివ్వదు. ధనం నెమ్మదిగా పని చేసే విషం లాంటిది. బయటికి ఏ మాత్రం తెలియనీయక మనిషిని చంపగలదు. ఈ కారణం వల్లనే సాధువులు, గొప్ప గురువులు డబ్బును తాకరు. కాని, ఎవ్వరూ మనల్ని ధనాన్ని అసలు సంపాదించవలదని చెప్పరు. ఎప్పుడూ వారు "జీవితం మొత్తం డబ్బు వెంట పరుగెత్తకండి. మీ అవసరాలను అదుపు చేసుకోండి. ఇంకా, మరింత ధనాన్ని పోగుచేయడంలో జీవితాన్ని గడపకండి" అని బోధిస్తారు. ఇది మనందరికి గుణపాఠం.

గాంధీజీ, ఏదో సాధారణ కుటుంబానికి చెందినవాడు కాడు. ఆయన తండ్రి 'దివాన్'. ఆ రోజుల్లోనే కుమారుడిని ఇంగ్లండుకు చదువుకోసం పంపగలిగిన స్తోమత వున్నవారు. నలభై ఏళ్ళ వయసప్పటికి గాంధీజీ ఒక అతి సాధారణ జీవితాన్ని గడపాలని నిశ్చయించుకున్నాడు. కోకొల్లలుగా ధనాన్ని సంపాదించగల సామర్థ్యం వుండినప్పటికి, "ప్రజల కోసం నేను ఏమైన సేవ చేయాలి. కేవలం డబ్బు సంపాదనకు మాత్రమే నా కాలాన్ని వృథా

చేయరాదు'' అని తలచాడు. సృష్టికర్త స్వయంగా నన్ను కాపాడుతాడన్న నమ్మకాన్ని ప్రదర్శించాడు. ఆ ధైర్యంతోనే భగవాన్ మదురై నుండి పదిహేడేళ్ళ ప్రాయంలోనే తిరువణ్ణామలై వచ్చేశారు. తమ దగ్గరున్న చాలా కొద్దిపాటి చిల్లర, తినుబండారం అక్కడికి చేరిన మొదటి రోజే విసిరివేశారు. అప్పటి నుండి తన బాగోగుల బాధ్యత పూర్తిగా అరుణాచలేశ్వరునిదేనని నమ్మారు. ఆ విషయమై భగవాన్‌కు ఏ కోశానా అనుమానం లేదు. ఆ కారణంగా ఇల్లు వదిలేటప్పుడు అయిదు రూపాయలున్నప్పటికీ, ఖర్చులకు మూడు రూపాయలను మాత్రమే రైలు ఖర్చులకు తీసుకుని బయలు దేరారు. శరణాగతి అంటే అది అని గుర్తించాలి.

**ఉన్నత శక్తిపై నమ్మకం**

''నీవెందుకు చింతిస్తావు? ఆ ఉన్నత శక్తి నీ గురించి ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలో తనే తీసుకుంటుంది'' అంటారు భగవాన్. భగవాన్ రమణ మహర్షి, శ్రీరామకృష్ణ ఎందువల్ల క్యాన్సర్‌తో బాధ పడ్డారు. ఆ శక్తి వాళ్ళను గురించి సరిగా శ్రద్ధ తీసుకోలేదని మన బోటి వాళ్ళం జవాబిస్తాం. కాని వాళ్ళు ఆ వ్యాధి పట్ల ఎలా ప్రవర్తించారో గమనించండి - వాళ్ళు దాన్ని అసలు పట్టించుకోనే లేదు. మనకందరికి, శారీరక, మానసిక సమస్యలు వుండనే వుంటాయి. అసలు సమస్య అంటూ లేని సమయమే వుండదు. కాని భగవంతుని కృపతో మనం వాటిని ఎక్కువ చింతించకుండ ఎదుర్కొంటాము.

## అవధులు అవసరం

శంకరాచార్యులు "అర్థమనర్థం భావయ నిత్యం" జాగ్రత్తగా వుండండి. ధనం ముఖ్యమే, కాని ఎక్కువ ధనం ఎక్కువ సుఖాన్ని స్తుందని అనుకోకండి. అధిక ధనం వుంటే, ఈ లోకంలో ఎన్నో సమస్యలు వచ్చి పడతాయి. మన పిల్లలను చూసి కూడ భయపడతాం. అవసరాన్ని మించిన ధనం కష్టాలను తెచ్చి పెడుతుంది. అందుకే మనం అవధులను గుర్తుంచుకొని, అవసరమై నంతలో తృప్తి చెందాలి. స్వయంకృషితో సంపాదించుకున్న దానితో సరిపెట్టుకోవాలి. రమణులు కూడ పని, సంపాదనల సముద్రంలో పడవద్దంటారు. ఏమి చేయాలో అంత చేసి, తీరిక అంటూ దొరికితే, పూజ, జపం లేదా ఆ పరమాత్మని గురించిన ధ్యానం చేసుకోమంటారు. నిరంతరం పని చేస్తూ వుండాలని అనుకోవద్దు. ఈ లోకం ఒక పెద్ద సముద్రం - కృతి మహోదధౌ పతన కారణం. కర్మ ఫలాన్ని బట్టి భగవంతుడు ఆనందాన్ని అందిస్తాడు - కర్తురాజ్ఞయా ప్రాప్యతే ఫలం.

న కర్మణా ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వ మానసుః - ఋషులు, మునులు, కర్మల ద్వారా, సంతానం ద్వారా లేదా ధనం ద్వారా శాశ్వతత్వాన్ని పొందలేదు. పరమానందం వీటి ద్వారా కాదు, త్యాగం వల్ల మాత్రమే లభిస్తుంది. అసలు ఈ త్యాగమంటే ఏమిటి? చేస్తున్న ఉద్యోగం మొదలైన వాటిని వదిలి పెట్టి అరణ్యంలోకి వెళ్ళిపోవడం కాదు. త్యాగమంటే మన అహంకారాన్ని, వ్యక్తిత్వ భావాన్ని వదిలిపెట్టడం, అహంకార మమకారాలను దరిచేర నివ్వక పోవడమే.

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు
# ప్రొఫెసర్ కె. స్వామినాథన్

మల్లాది ఫణిమాల

**ఉపోద్ఘాతము:**

ప్రొఫెసర్ కె. స్వామినాథన్‌గారు (1896-1994) మద్రాసులోని ప్రెసిడెన్సీ కాలేజీలో ఇంగ్లీషు బోధించేవారు. 'శ్రీరమణ పరమాత్మ' అనే గ్రంథాన్ని వ్రాశారు. నేషనల్ బుక్ ట్రస్ట్ వారికై "శ్రీరమణ మహర్షి' అనే గ్రంథాన్ని కూడా వ్రాశారు. శ్రీ మురుగనార్ రచించిన "గురువాచక కోవై (1282 పద్యాలు)" రమణ సన్నిధి ముఱై (1851 పద్యాలు) కవితలను ఆంగ్లంలోకి అనువదించారు. శ్రీరమణాశ్రమానికి వ్రాసే ఉత్తరాలలో శ్రీరమణులను "అమ్మా అప్పా" అని సంబోధన చేసేవారు. ప్రొఫెసర్ స్వామినాథన్ గారు ఆ ఉత్తరాలలో 'శ్రీరమణ శిశువు" అని సంతకం చేసేవారు. నూరు సంపుటాల మహాత్మాగాంధి రచనల సంకలనానికి ప్రొఫెసర్ స్వామినాథన్ గారు ప్రధాన సంపాదకులు. అంతే కాక, కొంతకాలం "ది మౌంటెన్ పాత్" కి సంపాదకులుగా కూడా వారు వ్యవహరించారు. 1972లో ప్రొఫెసర్ కె. స్వామినాథన్ గారికి పద్మభూషణ్ బిరుదు లభించింది. 1988, డిసెంబరు 3న పుదుక్కోట్టైలో జన్మించిన ప్రొఫెసర్ కె. స్వామినాథన్ గారి తండ్రి పేరు శ్రీ పి.ఎస్. కృష్ణస్వామి అయ్యర్, తల్లి పేరు శ్రీమతి ధర్మాంబాళ్. ఆంగ్ల సాహిత్యము నందు బి.ఏ. (ఆనర్స్) డిగ్రీని

వీరు 1917వ సంవత్సరంలో పూర్తి చేశారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మరియు డా. యు.వి. స్వామినాథ అయ్యరుగారు, ప్రొఫెసర్ కె. స్వామినాథన్ గారికి ఉపాధ్యాయులు. అట్టి మహానుభావుల వద్ద వీరు శిష్యరికం చేయడం నిజంగా వీరి అదృష్టము.

1915వ సంవత్సరంలో పుదుక్కోటైకి చెందిన శ్రీ కె. స్వామినాథన్ గారి కుమార్తె అయిన విశాలాక్షి గారితో ప్రొఫెసర్ స్వామినాథన్ గారి వివాహం జరిగింది. వీరు 1915 ఏప్రిల్/మే మాసాలలో మహాత్మగాంధీని మొట్టమొదటిసారిగా కలిశారు. గాంధీ గారి ప్రభావం వీరి మీద అమితంగా ఉన్నదని చెప్పాలి.

## ప్రొ॥ స్వామినాథన్‌గారి జీవితంలో శ్రీరమణుల ఆగమనం

శ్రీ టి.కె. చిదంబరనాథ ముదలియార్ అనబడే పండితుడు ప్రొ॥ కె. స్వామినాథన్ గారికి, అరుణగిరిని కొనియాడుతూ శ్రీ గుహై నమశ్శివాయర్ రచించిన శ్లోకాలను ఇచ్చి వాటిని వీలున్నప్పుడు చదువుకోమన్నారు. ఇలా అరుణాచలం గురించి తెలుసుకున్న కె. స్వామినాథన్ గారు, ఒకరోజు వారి శిష్యుడైన ఎమ్.జీ. షణ్ముఖమ్ అనునతను శ్రీ రమణులను గురించి కీర్తిస్తూ మాట్లాడటం వినటం జరిగింది. అదే కాక, వారు ఉద్యోగం చేస్తున్న కళాశాలకు, ఒకసారి శ్రీ కావ్యకంఠ గణపతి ముని వచ్చి భగవాన్ శ్రీ రమణ మహర్షి గారి గురించి ఎన్నో గొప్ప విషయాలు ప్రసంగించారు. ఎందరో స్నేహితులు కూడా శ్రీరమణులను కీర్తిస్తూ, ప్రొఫెసర్ కె. స్వామినాథన్ గారికి ఉత్తరాలు వ్రాశారు. ఇంత మంది శ్రీరమణులను గురించి కీర్తిస్తూ చెప్పినా, గాంధేయ క్రియాశీలత

పట్ల అంకిత భావం కలిగియున్న ప్రొ॥ కె. స్వామినాథన్ గారికి శ్రీరమణులను దర్శించుకోవాలన్న కోరిక ఏ మాత్రం కలగలేదు.

1930లో శ్రీ మీనాక్షి కళాశాల నుండి ప్రెసిడెన్సీ కళాశాలకు ఆంగ్ల విభాగంలో అదనపు ప్రొఫెసరు పదవిని, ప్రొ. కె. స్వామినాథన్ గారు అధిరోహించారు. అప్పుడు వారు ఒక వీడియో ఇంటర్వ్యూలో ఇలా సెలవిచ్చారు. ఆనాడు ఎంతో మూర్ఖంగా, ఉన్మత్తము అయిన ఈ ప్రపంచంలో చేయవలసిన పనులెన్నో ఉండగా, మహాత్మాగాంధీ సమాజానికి ఉపయోగపడే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలో ఒక మహత్తరమైన ఉద్యమాన్ని నడుపుతూండగా, ఏదో ఒక మూల ఏ పనీ చేయకుండా ఉండే శ్రీరమణుల పట్ల నాకేమీ ఆసక్తి కలగలేదు'' అని నమ్మి శ్రీరమణులను దర్శించుకొనుటకు అరుణాచలం వెళ్ళలేదు అని వారు అన్నారు. 1940లో ప్రొ॥ కె. స్వామినాథన్ గారి తండ్రిగారు గతించడం వల్ల, వారికి ఎన్నో మానసిక సంఘర్షణలను, సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ సమయంలో వారికి పెద్ద దిక్కు అయిన సర్ పి.ఎన్. శివస్వామి అయ్యర్ గారు బెంగళూరులో ఉండే ఒక సంస్కృత పండితుని వద్ద బ్రహ్మ సూత్రాలను అభ్యసించమని సలహానిచ్చారు. ఇదంతా కేవలం సిద్ధాంతం కాదు తిరువణ్ణామలైకి వెళ్ళి శ్రీరమణులను దర్శించుకోమని శ్రీ శివస్వామి కూడా ప్రొ॥ కె. స్వామినాథన్‌కు చెప్పారు.

ప్రొ॥ కె. స్వామినాథన్ గారికి కవిత్వంలో ఎంతో ఆసక్తి ఉండటం వల్ల మురుగనార్ స్వామి పద్యాలను, కృతులను చదివారు. ఇంతటి గొప్ప కవిత్వానికి స్ఫూర్తినివ్వగలిగిన వారు దైవ

సంపన్నులే అయి ఉంటారని ప్రొ॥ స్వామినాథన్ గారికి అనిపించింది. గ్రాంట్ డఫ్ వారి కళాశాలకు వచ్చినప్పుడు, ఆయనకి ప్రొ. స్వామినాథన్‌గారు కళాశాలంతా చూపిస్తున్నప్పుడు, గ్రాంట్‌డఫ్ యథాలాపంగా, ''శ్రీరమణ మహర్షిని దర్శించుకున్నారా'' అని అడిగారు. ఇటాలియన్ తత్త్వంలో నిష్ణాతుడైన ఒక ఆంగ్లేయుడు మహర్షి గురించి వారికి చెప్పటం విని ప్రొ॥ స్వామినాథన్‌గారు సిగ్గిల్లారు. దప్పిక తీర్చే నీటి వసతి సమీపంలో ఉందని ఆ మూర్ఖపు ఒంటెకి తెలిసి వచ్చినట్లయింది అని ప్రొఫెసర్ గారు అన్నారు.

ఇదంతా సర్ శివస్వామి అయ్యర్‌గారికి చెప్పి, ప్రొ॥ స్వామినాథన్ గారు శ్రీరమణుల దర్శనానికి వెళదామనుకుంటు న్నానని చెప్పారు. అది విన్న శ్రీ శివస్వామి అయ్యర్‌గారు ఇలా సలహా ఇచ్చారు. ''స్వామినాథన్, నువ్వింకా, చిన్నవాడివి. నీకు ఇంకా కుటుంబ బాధ్యతలు తీరలేదు. శ్రీరమణుల వద్దకు వెళ్తే, వారి ప్రభావంలో కొట్టుకుపోయి, అగాధంలో పడిపోతావేమో!! కాబట్టి నీతో పాటు ఎవరినైనా స్నేహితులనో, కుటుంబసభ్యులనో తీసుకొని వెళ్ళు'' అని చెప్పారు. శివస్వామి అయ్యర్‌గారు చెప్పినట్టుగానే ప్రొ॥ కె. స్వామినాథన్ గారు తన భార్యనీ, ఇద్దరు విద్యార్థులనీ వారి వెంట తీసుకువెళ్ళారు.

## శ్రీరమణుల దర్శనం

1940 సెప్టెంబరు 29వ తేదీన ప్రొ॥ కె. స్వామినాథన్ గారు మొట్టమొదటి సారిగా శ్రీరమణులను దర్శించుకున్నారు. అది వారి జీవితంలో చిరస్మరణీయమైన సంఘటన. ''ఆప్తులనుగానీ,

లోకంలో నా సుఖాలనిగాని, వదలుకొనేట్టు మహర్షి చేయలేదు. వాళ్ళందరినీ నాతో ఇంకా సుసంపన్నంగా, పవిత్రంగా ఉంచారు'' అని ప్రొ॥ కె. స్వామినాథన్ గారు తోటి రమణభక్తులతో చెప్తుండే వారు. 1940వ సంవత్సరంలో శ్రీరమణుల ప్రథమ దర్శనం లభించగా, ఆఖరి దర్శనం 1950 ఏప్రిల్ 14వ తేదీన లభించింది. ఈ నడిమి కాలంలో ప్రొ॥ కె. స్వామినాథన్ గారు శ్రీరమణాశ్రమానికి తరచు వెళ్ళేవారు. వారాంతాలలో, సెలవుల్లో, ఇలా వీలున్నప్పుడల్లా శ్రీ భగవాన్ దర్శనానికై వెళ్ళేవారు. శ్రీరమణులను దర్శించిన ప్రతీసారీ, తల్లి ఒడిలో భద్రంగా కూర్చునే శిశువు ఎంత సంతోషిస్తుందో, అలా సంతోషించేవారు, ప్రొ॥ కె. స్వామినాథన్ గారు.

''నింగిలో ప్రకాశించే సూర్యభగవానులవలె శ్రీరమణులు పరిపూర్ణ తటస్థులనీయు, ఇంతటి తటస్థులు ఆకస్మాత్తుగా మనందరి కోసం వ్యక్తిత్వాన్ని దాల్చి, ఎంతో సాత్త్విక శక్తినీ, మానవత్వాన్నీ, సొగసునీ, తల్లివలే మాతృత్వాన్నీ, కనబరచటమే కాకుండా, ఎదుటివారి అవసరాలను బట్టి తమ చిదానందాన్ని అతి సూక్ష్మంగా శ్రీరమణులు ఎఱుకపరచేవారు'' అని ప్రొ॥ స్వామినాథన్ శ్రీ భగవానులను కొనియాడి, కీర్తించేవారు.

ప్రొ॥ కె. స్వామినాథన్ గారు చదివే షేక్స్పియర్ రచనలను, కీట్స్ లేఖలనూ ఎంతో ఉత్సాహంతో శ్రద్ధగా, ఒక బాలునివలే శ్రీరమణులు వినేవారు. అలా వినటమే కాకుండా, ప్రతిదానిలోని ప్రత్యేకతను, వాటిలో విశ్వవ్యాప్తమైన సత్యాన్ని, శ్రీ భగవానులు శీఘ్రంగా నమ్మకం కలిగే విధంగా వివరించేవారు. శ్రీరమణుల

వాత్సల్యం అంతా ఇంతా అని చెప్పలేము. వారి వాత్సల్యానికి అవధులు లేవు.

శ్రీరమణుల కరుణను, వాత్సల్యాన్ని సంపూర్ణ స్థాయిలో పొందిన ప్రొ॥ కె. స్వామినాథన్ గారు, శ్రీరమణుల చివరి రోజుల్లో తరచుగా శ్రీరమణాశ్రమానికి వెళ్ళి, సద్గురు రమణులను దర్శించుకునేవారు. శ్రీ రమణులు ఏడు రోజుల్లో దేహం చాలిస్తారనగా, ప్రొ॥ కె. స్వామినాథన్ వారిని చివరిసారిగా దర్శించుకున్నారు. శ్రీరమణుల మహా నిర్యాణం తరువాత శ్రీ స్వామినాథన్ ధర్మాలయంలో, శ్రీరమణ భక్తి సభ యొక్క సాప్తాహిక సత్సంగాలు ఏర్పాటు చేశారు. మద్రాసులో వారి స్వగృహమునకు ధర్మాలయం అని పేరు. 1977వ సంవత్సరం వరకు ఈ సప్తాహిక సత్సంగాలు అవిరామంగా కొనసాగాయి. అటు పిమ్మట ఈ సత్సంగానికే మద్రాసు రమణ కేంద్రం అని పేరు వచ్చింది. ఇది మద్రాసులో వేరే చోటికి తరల్చబడింది.

1971వ సంవత్సరంలో ప్రొ॥ కె. స్వామినాథన్ గారి కృషి ఫలితంగా దేశవ్యాప్తంగా శ్రీరమణ మహర్షి స్మారక తపాలా బిళ్ళ (పోస్టేజ్ స్టాంప్) విడుదల అయ్యింది. 1972వ సంవత్సరంలో వీరికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. 1980వ సంవత్సరంలో, ఢిల్లీలోని లోడి ఎస్టేట్ నందు ఒక రోడ్డుని 'మహర్షి రమణ మార్గ్' అనే పేరుతో పిలువబడేలాగ చేశారు. ప్రొ॥ కె. స్వామినాథన్ గారు ఢిల్లీలో ఉండగా, వారి స్వగృహ మందు ప్రతీ వారము రమణ సత్సంగాలు నిర్వహించేవారు. ఇది కాలక్రమేణ ఢిల్లీ రమణకేంద్రంగా రూపుదిద్దుకుంది.

ప్రొ॥ స్వామినాథన్ గారు మౌన్‌టెన్‌పాత్ సంపాదకులుగా కూడా ఎన్నో సంవత్సరాలు ఆశ్రమానికి సేవ చేశారు. శ్రీ మురుగనార్ రచించిన గురు వాచక కోవై లోని 1253 కృతులను ప్రొ॥ కె. స్వామినాథన్ గారు ఆంగ్లంలోనికి అనువదించారు. ఈ కృతులన్నీ కూడా మౌన్‌టెన్‌పాత్‌లో ప్రచురితమయ్యాయి. శ్రీ మురుగనార్ గారు రచించిన రమణ సన్నిధి మురైని కూడా వీరు ఆంగ్లంలోనికి అనువదించి, అశేష రమణ భక్త లోకానికి ఎనలేని సేవ చేశారు.

వారి చివరి క్షణాల వరకు చక్కటి ఆరోగ్యాన్ని, చక్కటి కార్యశీలత గల జీవితాన్ని, దేశానికి సేవ చేసే భాగ్యాన్ని, గురు రమణుల అనుగ్రహం ద్వారా పొందిన ప్రొ॥ కె. స్వామినాథన్ గారు వారి 97వ ఏట కాసిని కొబ్బరి నీళ్ళు తాగిన పిమ్మట, రమణైక్యం చెందారు. 1994, మే 19వ తేదీన, మధ్యాహ్నం 12 గంటలకు బంధుమిత్రులు ''అరుణాచలశివ అరుణాచలశివ'' అని జపిస్తుండగా, ప్రొ॥ కె. స్వామినాథన్ గారు ప్రాణాలను విడిచారు.

శ్రీరమణుల అనుగ్రహం ఉంటే అన్నీ ఉన్నట్లే. ఒక కళాశాల ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన ప్రొ॥ కె. స్వామినాథన్, భారతదేశపు ప్రధాన మంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ, వంటి మహానుభావుల మన్ననలు సైతం అందుకోవటమే కాక, అశేష రమణభక్తలోకానికి వారి రచనల ద్వారా, ఎంతో సేవలనందించి, గురుభక్తికి నిర్వచనంగా, ఆచంద్రతారార్కం నిలిచారు ప్రొ॥ కె. స్వామినాథన్ గారు.

* * *

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు
## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

తరువాత కొంతకాలానికి ఇలాంటి సంఘటనల గురించి శ్రీ భగవాన్‌తో మాట్లాడాను. ఒకరోజు ఆశ్రమాన్ని దర్శించడానికి వచ్చిన భక్తులలో ఒకాయన తన సంచీని ఆఫీసు దగ్గర వదిలి సర్వాధికారి దగ్గరకు విభూతి ప్రసాదము తీసుకోవడానికి వెళ్ళారు. తిరిగి వచ్చే సరికి ఆ సంచీలేదు. ఒక కోతి ఎత్తుకు పోయింది. ఆ సంచిలో ఆయన బట్టలూ, పర్సూ కూడా ఉన్నాయి. ఆయన చాలా కంగారు పడుతున్నారు. ఇంటికి వెళ్ళడానికి రైలు టిక్కెట్టుకు కూడా డబ్బులు లేవు. కోతి నుండి సంచీని సంపాదించడానికి అందరూ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. విషయం శ్రీ భగవాన్ దృష్టికి వెళ్ళింది. అందరూ ఆ భక్తుని పట్ల సానుభూతి ప్రకటిస్తున్నాము. శ్రీ భగవాన్ దగ్గరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకూడదే అని నా మనసులో అనుకున్నాను. అదృష్టవశాత్తూ, సంచీ చివరకు దొరికింది. సంచీలో పండ్లు మాత్రము తీసుకొని, కోతి సంచీని పారేసింది. కోతికి కావలసినవి ఆ పళ్ళు మాత్రమే.

శ్రీ భగవాన్‌తో యీ విషయం గురించి మాట్లాడుతున్నప్పుడు, నా చిత్తూరు స్నేహితులు నాకు చెప్పిన ఒక సంఘటన గురించి ప్రస్తావించాను. నా స్నేహితులు ముగ్గురు తిరుపతికి కారులో వెళ్ళారు. తిరిగి వచ్చేటప్పుడు ఏదో కారణం వల్ల ఆ కారులో ప్రయాణం చేయలేదు. కొంతసేపు తరువాత, ఇరుసు విరిగి

పోయిన కారణం వల్ల ఆ కారు ప్రమాదంలో ఇరుక్కుందని తెలిసింది. శ్రీ వేంకటేశ్వరస్వామి కరుణ వలన తాము ఆ ప్రమాదం నుండి బయటపడ్డామని నా స్నేహితులు చెప్పారు. భగవంతుడు ఆ ప్రమాదమే జరగకుండా కాపాడి ఉండవచ్చుకదా అని నేను ప్రశ్నించాను. ఆ ప్రశ్న అమర్యాదా పూర్వకము కాదు. కానీ, నాకు ఎట్టి సమాధానమూ దొరకలేదు.

ఇప్పుడు శ్రీ భగవాన్‌ను కూడా ఇదే ప్రశ్నించాను. "ఈ సందర్శకుని సంచీ ముందు పోవడమెందుకు? ఆయన అంత కంగారు పడటమెందుకు? తరువాత సంచీ దొరకడమెందుకు? నా చిత్తూరు స్నేహితుల కారు కూడా ప్రమాదంలో ఇరుక్కోవడము, వాళ్ళు తప్పించుకోవడమూ అనవసరము కదా? భగవంతుడు ఈ ఇబ్బందులనన్నింటినీ తొలగించవచ్చు కదా?"

శ్రీ భగవాన్ కొద్దిసేపాగి, ఇలా బదులిచ్చారు. "అలా చేస్తే వీరికి భగవంతుణ్ణి గురించీ, ఆయన కరుణ గురించి తలచుకొనే అవకాశమే ఉండదు".

ఇలాంటి సంఘటనలెందుకు జరుగుతాయో నాకప్పుడర్థ మయ్యింది.

1934-1942 సంవత్సరాల మధ్యలో, అంటే, నేను తరచుగా శ్రీ భగవాన్‌ను దర్శించడం మొదలుపెట్టిన దగ్గర నుంచీ నేను ఆశ్రమవాసినయ్యేంతవరకూ, అనేక చిన్న చిన్న సంఘటనలు జరుగుతూ వచ్చాయి. ఇవన్నీ నన్ను శ్రీ భగవాన్ దగ్గరకు తీసుకు వెళ్ళడానికి, వారితో నా బంధము బలవత్తరమవ్వడానికీ దోహద

మిచ్చాయి. ఉన్నట్లుండి శ్రీ భగవాన్ దగ్గరకు వెళ్ళాలనిపించేది. ప్రయాణానికి పరిస్థితులు అనుకూలించేవి. శ్రీ భగవాన్ దగ్గరకు వెళ్ళాలనిపించినప్పుడల్లా, కొద్ది రోజులు చిత్తూరులో నాకు పని ఉండేది కాదు. పనులున్నా వాటిని కొద్ది రోజులు వాయిదా వేసుకోవడానికి వీలయ్యేది. ఒక్కోసారి, వాటిని నా స్నేహితులకు అప్పచెప్పడం కుదిరేది. అలా చేయడం వల్ల నాకు ఎట్టి నష్టమూ జరిగేది కాదు. ఇంటిదగ్గర కూడా నాకేమీ పని ఉండేది కాదు. ఆశ్రమ ప్రయాణం కూడా సుఖంగా, ఆహ్లాదంగా జరిగిపోయేది. దారిలో ఏదైనా సహాయం కావలసి వస్తే, ఎలాగో, అనుకోని విధంగా ఆ సహాయం లభ్యమయ్యేది. ఆశ్రమంలో కూడా నాకు కావలసిన వసతులన్నీ కల్పించబడేవి. నాకు ప్రత్యేకంగా ఒక గది కూడా ఇవ్వబడేది. నా కంటే ఇంకా ఎంతో అర్హతలున్న భక్తులకు కూడా ఈ వసతులు లభించేవి కాదు. (వారు నాకంటే ఆశ్రమానికి ఎంతో సేవచేసిన వారు కానీ, ఆశ్రమానికి ధారళంగా విరాళాలిచ్చిన వారు గాని అయివుండేవారు)

శ్రీ భగవాన్ కరుణ వలన ఆశ్రమ యాజమాన్యం నా పట్ల అనుకూలంగా ప్రవర్తించేది. అంతే కాదు, అనేకమయిన ఇతర సంఘటనలు కూడా నాకు గుర్తుకొస్తున్నాయి. వాటిని పొందుపరచడానికి ఇదే సరైన సన్నివేశమని భావిస్తాను. ఒకటి రెండు రోజులలో నాకు ఆశ్రమ భోజనం సరిపడదని తెలిసిపోయింది. దానిని మించి, నేను అన్నమును బహుకొద్దిగా తింటాను. నా విస్తరిని చూసిన శ్రీ భగవాన్ ఒకసారి, ''అంత తక్కువ భోజనముతో ఎలా గడపగలుగుతున్నారు మీరు?'' అని ప్రశ్నించారు. *(సశేషం)*

# అసలైన గురువు

(మౌంటెన్‌పాత్ (ఏప్రిల్-జూన్ 2020 సంచిక)లో ''హు ఈజ్ ఎ జెన్యూయిన్ గురు?'' అన్న సంపాదకీయం యొక్క స్వేచ్ఛానువాదం)

**అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి**

ఈ రోజుల్లో గురువులకు కొదువలేదు. తమ ప్రయత్నం, ప్రావీణ్యతలను బట్టి కోరే దక్షిణను చెల్లిస్తే, ఏ సమస్యనైనా పరిష్కరిస్తామని చెప్పడానికి ఎందరో గురువులు లభిస్తున్నారు. మరి అలాంటప్పుడు వారిలో ఏదో కొంత శక్తి, సామర్థ్యాలు తగ్గినప్పుడు, మనం దేని కోసం, కంటికి కనిపించని, మాట్లాడలేని గురువు కోసం వస్తుంటాం? సంప్రదాయక పద్ధతికి ఇది భిన్నంగా కనిపిస్తుంది.

## మనం ఎన్నుకొనడం కాదు

కాని ఈ ఆలోచన ఒక ముఖ్యమైన అంశాన్ని పరిగణనలోకి తీసుకోదు. అరుణాచలం దర్శనం కోసం మనంతట మనం వస్తామని, భగవాన్ రమణులను మనం గురువుగా ఎంచుకుంటామని అనుకోవడం పొరబాటు. జరిగేది ఏమిటంటే, భగవానే మనల్ని ఎన్నుకుంటాడు. అరుణాచలం ద్వారా లేదా భగవాన్ చిత్రపటం లేదా ఆయన చెప్పి, లేదా చేసిన రచనల ద్వారా సూచించిన ఉపదేశాలు మనల్ని ఆకర్షిస్తాయి. కాని ఆఖరుకు మనల్ని ఆకర్షించే శక్తి మనం నిశ్చయించుకొనడం వల్ల కలిగేది కాదు. మనం జీవిస్తున్న ఈ లోకాన్ని నడిపించే పలు శక్తులనే పరిమితమైన అవగాహన వల్ల పూర్తిగా తెలుసుకోలేని మనకు అది సాధ్యమౌతుందా? మన ప్రత్యేక 'హోదా'ను బట్టి కొనాలా వద్దా, అని ఆలోచించి, ఏదో కొని

ఉద్ధరిద్దామని అనుకొనడానికి భగవాన్ 'అమ్మకానికి' వున్న ఒక వస్తువు కాదు. దానికి విరుద్ధంగా భగవాన్ జ్ఞానోదయం కోసం ఆర్తిగా దరి చేరేవాళ్ళ స్థిరాభిప్రాయాలను, అజ్ఞానాన్ని, గర్వాన్నీ కాల్చి, నశింపజేసే అగ్ని. అలాగే, భగవాన్‌తో అర్థవంతమైన సంపర్కం కలిగిన వాళ్ళను వారి ఘనత గురించిన దురభిప్రాయాల నుండి తొందరగా దూరం చేస్తారు.

అసలైన గురువు, మనం ఎవరని మనం అనుకొంటున్నామో దాని గురించిన భ్రమలను తొలగించి నాశనం చేస్తాడు. అది బాధాకరంగా వుండే క్రియ. దానికి సిద్ధమై బలంగా వుంటే తప్ప మనం భయంతో జంకుతాం. బలమైన అహం వున్న వారు ఆ దరిదాపుల్లోకి రారు. కాని ఈ జీవితంలో బాహ్యంగా, భౌతికంగా కనపడే వాటికంటే నిజమైన అంశాలు వున్నాయని నమ్మినవారు గురువు పిలుపును గుర్తిస్తారు.

భగవాన్ ఎప్పుడూ స్వాగతిస్తూనే వుంటారు. అది ఆయన సహజ స్వభావం. ఒక కాంతివంతమైన వెలుగును చుట్టూ ప్రసరింప జేస్తూ, నిరంతరం తమ ఆకర్షణ శక్తికి లోబడిన వారినందరిని దాపుకు చేర్చే ప్రయత్నం చేస్తూ వుంటారు. మహాశక్తితో కూడిన అరుణాచలం యొక్క ప్రత్యక్ష రూపం భగవాన్. అరుణాచలమంటే ఎండల బారినడి, ఒక నిర్వీర్యము, జడమైన రాళ్ళ కుప్ప కాదు. అది మన అవగాహనకు అందని ఒక అగుపడని గుప్తము, శక్తివంతము, మార్మికము, సజీవమైన ఉనికి గలది. కోట్ల కొలది సంవత్సరాల కాలం నుండి మనం సంభ్రమాశ్చర్యాలతో గమనిస్తున్న

సత్యము. కొందరికి దాన్ని దర్శించుకున్న తక్షణమే వారిలో దాని నుండి విడివడ లేని ఆకర్షణను కలుగజేస్తుంది. ఇతరులు దానిని ఒక మామూలు రాళ్ళ గుట్టగా మాత్రమే భావిస్తారు. కొన్ని చారిత్రక ఆధారాల ద్వారా అరుణాచలం యొక్క పురాతనత్వాన్ని గ్రహించగలం.

## అరుణాచలం ఆకర్షణ

ఏడవ శతాబ్దికి చెందిన తమిళ శైవ జ్ఞాని, కవియైన తిరుజ్ఞాన సంబంధర్ తమ 'తేవరమ్' అన్న తమిళ శైవ రచనలో పూజ్య అరుణాచలేశ్వరుని పొగడ్తలతో ముంచెత్తారు. మాణిక్య వాచకర్ అన్న తొమ్మిదివ శతాబ్దపు తమిళ శైవ జ్ఞాని అరుణాచల యాత్రకు వచ్చినప్పుడు, ఆ పర్వత పాద సానువులలో నెలవుంటున్న మహాత్ముల భక్తిని గొప్పదనాన్ని 'తిరువెంబావై' అనే ప్రఖ్యాత గీతంలో అరుణాచలం యొక్క మార్మికత, ప్రఖ్యాతిని వర్ణించారు. ఒక యుగం కంటె ఎక్కువ కాలం నుండి అరుణాచల ప్రాధాన్యత తెలిసినదే.

ఎక్కడి నుండియో వచ్చిన భగవాన్ రమణులు అరుణాచల ప్రాముఖ్యాన్ని ప్రపంచం దృష్టికి తెచ్చారని మనకు అనిపించి నప్పటికి, నిశితంగా పరీక్షిస్తే మహర్షి తమిళ శైవ నాయనార్ల గొప్ప సంప్రదాయాన్ని ఫలవంతం చేస్తున్నట్లు విశదమవుతుంది. జీవితంలో ఆయన పరమ ధ్యేయం సనాతన ధర్మాన్ని పునరుజ్జీవపరచడమే అని బోధపడుతుంది. పలు సవాళ్ళు ఎదురైనప్పటికి, ఈ నవీన కాలానికి కూడ ఆ ధర్మం అనువైనదని

ఋజువు చేశారు భగవాన్. ఈ క్రమంలో అరుణాచలం పట్ల తమ గాఢమైన భక్తి, ప్రేమల ద్వారా అపరమితమైన జ్ఞానార్జన సులభ సాధ్యమని చూపించారు.

ఇక ఎవరు అసలైన గురువు అన్న ప్రశ్నను పరిశీలిస్తే ఉన్నత సత్యాన్ని తెలుసుకునేందుకు మార్గాన్ని చూపించే అందరూ సద్గురువులనే భావించవచ్చు. కాని ఆ సంబంధం గట్టిది, పరిపూర్ణమైనదని చెప్పలేము. మిగతా అన్ని బాంధవ్యాల మాదిరి అది కూడ లక్ష్యాన్ని చేరిన తరువాత సమసిపోతుంది. పరిమిత జ్ఞానంతో అంతగా నీతివంతులు గాని గురువులనబడేవారు కూడ ఒక పాత్రను పోషించవచ్చు. పోతే, వాళ్ళు ఎలా వుండకూడదన్న దానికి ఉదాహరణలు గానే పనికి వస్తారు. ప్రపంచంలో నాయకులుగా చెల్లుబడి అవుతున్న వారు కూడ ఒక విషయంలో ఆదర్శవంతులు గావచ్చునేమోగాని అన్ని విషయాలలో అలా వారిని భావించలేము. మానవులు అందరూ స్వచ్ఛంగా, కల్తీలేని వారని అనలేము. గురువుల విషయంలో కూడ అదే నిజం. అలాంటి పరిస్థితుల్లో మనం మంచిని గ్రహించి మిగిలిన వాటిని త్రోసిపుచ్చుతాం. ఆ సంబంధాన్ని తెంపుకుని క్రొత్త చోట్లను వెదకుతాం.

## గురు సంప్రదాయం

ఈ రెండవ శ్రేణి గురువుల కంటే ఉన్నతమైన ఒక గురు సంప్రదాయం వుంది. గురు శిష్య సంప్రదాయం లేదా పరంపర త్రెంచబడలేని పవిత్ర బంధం. భగవాన్ రమణులకు సంబంధించిన సంప్రదాయం (లేదా ఆలోచనా క్రమం) క్రొత్తదేమీ కాదు. భగవాన్

యొక్క రచనలు లేదా భాషణలు గమనిస్తే ఆయన గురు దక్షిణా మూర్తి యొక్క అవతారమని తెలుస్తుంది. అతిలోతైన బోధనలను మౌనం ద్వారా అందజేయడం దాని ప్రత్యేకత. అలాగే ఆదిశంకరులు కూడ దక్షిణామూర్తి నుండి అబేధము కాదని తెలియవస్తుంది. దక్షిణామూర్తి స్తోత్రం ఆయన ఏదో అనుకోకుండ రచించినది కాదు.

మనకు మామూలుగా అర్థమయ్యే మాటల రూపంలో కాకుండ మౌనాన్ని ఎందుకు ఎంచుకున్నట్లు? ఇంతకూ మౌనమంటే ఏమిటి? ల్యాల్ వాట్సన్ అన్న మనుష్య వర్ణన శాస్త్రజ్ఞుడు (యాంత్రోపోలజిస్ట్) పాశ్చాత్యుల దృష్టిలో ఇంద్రియజ్ఞానం వస్తువులపై కేంద్రీకరించాలని భావిస్తారు. వారు శూన్యం గురించి ఆలోచించడం అతి కష్టమైనది అనుకుంటారు. శూన్యత వాళ్ళకు ఎంతో అసౌకర్యవంతమైన స్థితి. మాటల మధ్య వుండే అంతరాయాలను అర్థవంతమైన ఖాళీలుగా, మాటల ప్రభావాన్ని మరింత చేసే సాధనంగా వారు గుర్తించరు. ప్రాచ్య, ఆఫ్రికా దేశీయులు సంగీతంలో శబ్దమూ, నిశ్శబ్దములకు రెండింటికీ సమాన విలువలను ఇస్తున్నట్లే, మాటలకూ, మధ్య అంతరాలకూ ఇస్తారు. మౌనంలోని శబ్దాలను గుర్తిస్తారు. అందువల్ల స్వర రాగాల కంటే మధ్యలో వచ్చే అంతరాయాలలో (నిశ్శబ్దం) మునిగి పోతారు.

ఆధ్యాత్మిక గ్రంథాలను పఠించడం మంచిదే. కాని దాన్ని నిరంతరం జరపడం మంచిది కాదు. ఒక దశలో మనం ఇతరుల నుండి నేర్చుకున్న విషయాలను అనుసరించే సమయం వస్తుంది.

భావాలు, సూత్రాలు మన బాధలను తగ్గించలేవు, వాటిని ఆచరించి నప్పుడు మాత్రమే అది ఉపయోగపడుతుంది. వైద్యుల సలహాలు, వైద్య సమాచారం వల్ల మాత్రమే బాధానివారణ జరగదు; ఆ మందును ఉపయోగించినప్పుడే ఫలితం వస్తుంది. బాధ శాంతించి నప్పుడు సంబంధిత సమాచారాన్ని చదవము, ఆ మందును వాడము. అలాగే చికిత్సలో మొదటి మెట్టుగా మన చైతన్యంలో దాగి వున్న సున్నిత స్వరాలను పరికించి వినాలి, కాని అవి ఏవో రొదలని భావించరాదు. అలా తెలుసుకొనడానికి మౌనం అవసరం. అప్పుడు కాని వాటి ప్రాముఖ్యత ఏమిటి, వాటి నుండి మనం నేర్చుకొనవలసినది ఏమిటి అన్నది తెలియరాదు. తలపులో రూపంలో వున్న వాటిని గ్రహించినప్పుడు, అవి ఎవరికి కలుగు తున్నాయని ప్రశ్నించగలుగుతాము.

## గ్రహించాల్సిన విషయాలు

అలాగే, ప్రతి చిన్న విషయం గ్రహించవలసినది ఏదో వుంటుంది. కొందరు శిష్యులు గురువు నిత్య జీవితంలో పాటించే ప్రతి అంశం నుండి కూడ నేర్చుకొనవలసినది వుందని భావిస్తారు. అసలైన గురువు తమ ప్రతి చర్యలోను, తమ జ్ఞానాన్ని ఏదో విధంగా ప్రదర్శించుతుంటారు. రమణ భగవాన్ భోజనం తరువాత ఆయన విస్తరి శుభ్రంగా, క్రొత్తగా వాడనిదానిలా వుండేది. ఏదీ వృథా చేసే వారు కాదు. అలాగే ఏ అనవసరమైన చర్య కూడ వుండేది కాదు.

ఇక కొందరు తాము భగవాన్ గురు పరంపరకు చెందిన వాళ్ళమని చెప్పుకుంటారు. ఆలోచన మంచిదై వుండవచ్చుగాని

వారు చరిత్రలో భగవాన్ ఎవరు, ప్రస్తుతం ఎవరు అన్న సత్యాన్ని మరిచామని తెలుసుకోలేరు. అసలు భగవాన్ మనల్ని వదలి పోలేదు. పరంపర అన్నది అందుకే అర్థం లేనిది. అంతకంతకు ఎక్కువ మంది భక్తులు ఆశ్రమానికి మహర్షి ఆశీస్సులను కోరి దర్శిస్తున్నారు. సమాధి నుండి ప్రసరించే ఉత్కృష్టమైన కాంతిలో తరించడం ఒక భ్రమ కాదు. అక్కడ లభించే శాంతి దానికి నిదర్శనం. రెండవది, భగవాన్‌తో తమకు సంబంధం వుందని ఎవరైనా భావిస్తే ఆయన పేరుతో ముడిపడిన మహిమ, ప్రభావాలలో తాము మునిగిపోవాలని కోరుతున్నట్లా? అంటే తాము ప్రబోధిస్తున్నది సంపూర్ణం కాదు, స్వతంత్రంగా మనుగడ లేనిదని అర్థమా?

భగవాన్ అంటే భగవానే, విశిష్ఠులైనవారు. అందుకే ఆయన సాన్నిధ్యం కోసం ఆరాటపడతాం. మనమూ విశిష్ఠులైన వ్యక్తులమే మనం నిజంగా ఎవరని అంగీకరించడానికి ఇష్టపడం. ఆ భావన ఏర్పడే దాకా మనం ఆయన యొక్క అద్భుతమైన కాంతి యొక్క నీడలో మాత్రమే జీవిస్తాం.

**భూమి, వాయువు, నీరు, అగ్ని మరియు ఆకాశముతో తయారైన స్థూల శరీరము, చేసిన కర్మ యొక్క ఫలితాన్ని, ఆనందం మరియు దుఃఖం రూపంలో అనుభవించును.**

- ఆత్మబోధ

## Let Him Carry Your Burden

Talk 83

Dr.K. Subrahmanian

No human being is perfect; we all make mistakes, some minor and some major. We try to correct them. If we remain good for a short time, it is because of the grace of God. If somebody says, “He is a good man,” what he means is he has been good till now. This goodness is not a result of the person’s intelligence, but because of the grace of God. In one second, we can do something bad, something that we never expected to do. Then people will say, “How did this happen?” There is no answer to this. A man who is considered totally honest does something not expected of him - he steals. A man who is generally soft spoken, suddenly becomes very angry. You realize in all these cases that people are not predictable. If we have been good so far, it is due to the grace of the Lord.

If you know a particular Minister fairly well, there is no difficulty in getting things done in the department he is in charge. In fact, you don’t even have to ask for anything. When people come to know you are close to the Minister, they themselves will come and ask whether they can be of some service to you. Everyone respects you, not because of your intrinsic worth, but because of your closeness to the Minister; they know that if they please you, the Minister will be pleased. They are pleasing the Minister through you. If you know the Chief Minister, then you can

get things done without any difficulty in any department. Not only that, the Ministers themselves will be very keen to do something for you, even if you have not asked for anything. Again, it is not because of any great intelligence on your part, but because you know a person who has some power. If you know the Prime Minister, then even Chief Ministers will be prepared to do anything for you. Is it because of any great virtue in you? No, it is because of your closeness to a person in power. In other words, people are prepared to do a lot for you because of your association with the Minister, Chief Minister or Prime Minister.

